కర్నూలు | నంద్యాల
వార్త
17 డిసెంబరు 2022 శనివారం పేజీలు 4

# భూరికార్డుల స్వచ్ఛీకరణపై శ్రద్ధ తీసుకోండి

**- తహాశీల్దార్‌లను అదేశించిన జిల్లా కలెక్టరు**



**నంద్యాల, డిసెంబరు 16, ప్రభాతవార్త:** జిల్లాలో భూ రికార్డుల స్వచ్ఛీకరణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ ఆర్డీఓలను, తహాశీల్దార్‌లను అదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జేసి నిశాంతతో కలిసి భూ హక్కు పత్రాల పంపిణి, మ్యూటేషన్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. మ్యూటేషన్ దరఖాస్తులు పెండింగ్ లేకుండా విత్ఇన్ ఎస్ఎల్ఏలో పూర్తిచేయాలని సూచించారు. భూ సర్వే, ఫైనల్ ఆర్ఓఆర్ పూర్తి అయిన గ్రామాల్లో భూ హక్కు పత్రాల పంపిణికి చర్యలు తీసుకోవాలని అదేశించారు, చుక్కల భూములకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్లియర్‌చేయాలన్నారు. 2023 ప్రత్యేక ఓటర్ల నమోదు, సవరణ కార్యక్రమం క్షేత్రస్థాయిలో విచారించి ఓటర్ల జాబితాను పొందుపరచాలన్నారు. 18-19 సంవత్సరాల యువ ఓటర్ల నమోదుకు చర్యలు తీసుకోవాలన్నారు. జేసి మాట్లాడుతూ జాతీయ రహదారులు 340సి, 340డి, 167లకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ వెంటనే పూర్తిచేయాలని అదేశించారు. చుక్కల భూములకు సంబంధించి సర్వేనంబర్ల వారిగా ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉంటే ప్రతిపాదనలు సిద్దం చేసి ఆర్డీఓల ద్వారా పంపాలని ఆమె అదేశించారు. సమావేశంలో డిఆర్వో పుల్లయ్య, ఆర్డీఓ శ్రీనివాసులు, ల్యాండ్ సర్వే ఎడి హరికృష్ణ, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్‌లు, మండలాల తహాశీల్దార్‌లు పాల్గొన్నారు.

# అనుమానమే కడతేర్చింది..!

- అక్రమ సంబంధం..మర్లు మందే మట్టుబెట్టింది..
- తోడుకోడళ్లు ఇద్దరిది కిరాతక హత్య
- సూత్రదారి మామ..పాత్రదారులు కొడుకులు..
- కోట్ల ఆస్తికులు కటకటాలపాలు





అతికిరాతకంగా హత్య చేసిన భర్తలు (అన్నదమ్ములు) మామ..



హత్యకు గురైన ఇద్దరు తోడుకోడళ్ల

**ఇల్లు-పొలం తప్ప వేరే ఏమీ తెలియని కుటుంబం అది. తమ పని తాము చేసుకుంటూ ఒకరితో పనిలేకుండా తమమటుకు తాము బతికే మనుషులు వారు. ఇరుగుపొరుగుతో ఎప్పుడు దేనికి తగువు పడిన దాఖలాలు లేవు. అట్లని కలివిడిగా ఉన్న సందర్భాలు లేవు. ఊరందరిదీ ఒకదారి అయితే వీరి రూటే వేరు. కోట్ల ఆస్తి పరులమని మిడిసిపడింది లేదు..పండగ దినమని సంబరంలో మునిగితేలింది లేదు.. తెలిసిందల్లా సద్ది కట్టుకుని ఉదయం పొలం బయలుదేరి సాయంత్రానికి ఇంటికి రావడమే. మనుషులు మధ్యనే ఉంటూ అనాగరికంగా జీవించే ఈ కుటుంబంలో అనుమానమే పెనుభూతమై ఇద్దరు తోడుకోడళ్ల హత్యకు దారితీసింది. అన్నదమ్ముల ఇద్దరి భార్యలు మామ, భర్తల చేతిలో అతికిరాతకంగా హత్యకు గురైన ఘటన జిల్లాలో పెను సంచలనం రేపిన సంగతి విధితమే. ఓర్వకల్ మండల పరిధిలోని నన్నూరు గ్రామానికి చెందిన రామేశ్వరి(26), రేణుక(22)లు బుధవారం మద్యాహ్నం పొలంలో దారుణహత్యకు గురయ్యారు. ట్విస్ట్‌లపై ట్విస్ట్‌లు కలిగించిన ఈ హత్య ఉదంతాన్ని ఎట్టకేలకు పోలీసులు తేల్చారు. ఘటనకు సంబంధించి హంతకులుగా మామ గోవర్ధన్ ఏ1గా,కొడుకులు పెద్దగోవిందు ఏ2,చిన్న గోవిందు ఏ3గా పోలీసులు గుర్తించారు.**

•వివరాలు 2లో

కర్నూలు బ్యూరో,ప్రభాతవార్త :

# అంతర్‌జిల్లా మోటార్‌బైక్ దొంగలముఠా అరెస్టు..

- రాత్రివేళ మోటర్ బైక్‌లపై రెక్కీ
- బైక్ దొంగతనాలకు అలవాటుపడ్డ దొంగలు
- 27 మోటర్‌బైక్‌లు స్వాధీనం



**నంద్యాల క్రైం , డిసెంబరు 16, ప్రభాతవార్త:** జిలా , అంతర్‌జిల్లా మోటర్‌బైక్‌ల దొంగలముఠాను పోలీసులు అరెసు చేశారు. శుక్రవారం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి విలేఖరుల సమావేశంలో వెల్లడిం చారు. ఆయనతో పాటు వన్‌టౌన్ సిఐ కృష్ణయ్య, టూటౌన్ సిఐ ప్రభాకర్‌రెడ్డి, సిఐ రామకృష్ణ, ఎస్ఐ సుబ్బరామిరెడ్డిలు ఉన్నారు. ఈసందర్భంగా డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో, నంద్యాల టౌన్, కోవెలకుంట్ల, కొలిమిగుండ్ల, సంజామల, అవుకు, పాణ్యం పరిధిలో కడప జిల్లాలోని ప్రొద్దుటూరు. మైలవరం, జమ్మల మడుగు, అనంతపురం, తాడిపత్రి పోలీస్టేషన్ల పరిధిలో చోరీలకు అలవాటుపడ్డ చాకలి సుంకన్న గుడిపాడు గ్రామం యాడికి మండలం అనంతపురం జిల్లాకు చెందిన అరువ తిరుపాలు, కొలిమిగుండ్ల మండలానికి చెందిన మైల ఈశ్వరయ్య అనే దొంగలను ఎల్‌కెఆర్ ఫంక్షన్ హాల్ వద్ద సంచరిస్తుండగా నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. మరింత సమాచారం కోసం విచారించారు. విచారణలో నంద్యాల, పొరుగుజిల్లాలు అయిన కడప, అనంతపురం జిల్లాల్లో 27 మోటార్ బైక్‌లను దొంగలించినట్లు వెల్లడించినట్లు డిఎస్పీ తెలిపారు. డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి, డిఐజి సెంథిల్‌కుమార్, నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశాల మేరకు డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి అధ్వర్యంలో సిఐలు, ఎస్ఐ సుబ్బరామిరెడ్డి, ఎస్ఐ హరిప్రసాద్‌లు రాబట్టిన సమాచారం మేరకు దొంగలించిన బండ్లను వివరించారు. రాత్రి వేళ పట్టణంలో మోటార్‌బైక్‌లపై రేకి నిర్వహించేవారు. తాళాలు ఉంచి మరిచిపోయిన మోటార్ బైక్‌లు, డూప్లికేట్ తాళాలతో మోటర్ బైక్‌లను దోచుకుపోవడం అలవాటు అన్నారు. దొంగిలించిన సొమ్మును తక్కువ రేట్లకు విక్రయించేవారని తెలిపారు. అతితక్కువ సమయంలో మోటర్‌సైకిళ్ళ కేసును ఛేదించిన హెచ్‌సి ఆనందరావు, పిసి మస్తాన్, హెచ్‌సి మున్నా, కె ఏసుదాసు, ఎం శాంతిరెడ్డి, షేక్ అమీర్‌బాష, ఆర్ శ్రీనివాసరెడ్డి, ఎం నాగన్నలను ఎస్పీ, డిఎస్పీలు అభినందించినట్లు తెలిపారు.

కోర్టులో మోటర్‌బైక్‌లపై అప్పీళ్లు చేసుకోండి: దొంగతనాలకు గురైన మోటార్‌సైకిళ్ళపై కోర్టులో అప్పీలు చేసుకోవాలని డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



## భక్తి భావానికి ప్రతీక..

# ధనుర్మాసం..!

- పరమ పవిత్రం..నారాయణ నామ స్మరణం..
- విష్ణువుకు ప్రతీకరమైన మాసం..
- వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు..
- ప్రారంభమైన ధనుర్మాసం..
- జనవరి 16 వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు....

2లో

**కోసిగి, డిసెంబరు 15, ప్రభాతవార్త :** "మార్గ శీర్షోహం..అంటే 'మాసాల్లో మార్గశీర్షం నేనే' అని భగవద్గీతలో శ్రీకృష్ణ భగవానుడి ఉవాచ.. అంటే మార్గ శిర మాసానికి ఎంత ప్రాధాన్యం ఉందో అర్థం చేసుకోవచ్చు..నేటి నుంచి అన్ని వైష్ణవాలయాల్లోనూ, గృహాల్లోనూ ధనుర్మాస వేడుకలు ఆరంభమవుతున్నాయి.. ఈ నెల రోజుల వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు జిల్లాలో నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేశారు" "భక్తి భావానికి ప్రతీక ధనుర్మాసం.. మహా విష్ణువుకు ఎంతో ప్రీతి కర మాసం కూడా.. అందుకే వైష్ణవులు పరమ పవిత్రంగా భావిస్తారు.. శుక్రవారం నుంచి ప్రారంభమై జనవరి 15న గోదాదేవి కళ్యాణోత్సవంతో ముగియనున్నది.. ఈ మాసంలో ముక్కోటి ఏకాదశితో పాటు మరిన్ని పర్వదినాలు రానున్నాయి.. తిరుప్పావై పఠించడంతో పాటు నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం వైష్ణవ ఆలయాలు ముస్తాబవుతున్నాయి..

నేటి నుంచి జనవరి 15వ తేది వరకు ధనుర్మాస వేడుకలు నిర్వహించేందుకు జిల్లాలో ఆలయ నిర్వహకులు సమాయత్త మవుతున్నారు.. అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి డిసెంబరు 23న రావడం, జనవరి 3న సమ్మాళ్వార్ల పరమ పదోత్సవం, జనవరి 14న భోగి, గోదా కళ్యాణం అత్యంత వైభవంగా జరగనున్నాయి.. ప్రతి రోజు ఉదయం వేళల్లో తిరుప్పావై సేవ ఉంటుంది. ఈ నెల రోజుల పాటు విశేష అలంకారం, ప్రత్యేక ఆరాధనలు జరుగుతాయి..

**ధనుర్మాసం విశిష్టత:**

ధనుర్మాసం దేవతలకీ బ్రహ్మీ ముహూర్తం లాంటిది. కాలాన్ని కొలిచేందుకు మనకు అనేక కొలమానాల్లో చంద్రమాన, సౌరమానాలు ముఖ్యమైనవి. చంద్రుడు ఏ నక్షత్రంలో ఉంటే దాని ప్రకారం చాంద్రమానం లెక్కిస్తారు. సూర్యుడు ఒక్కొ రాశిని దాటడాన్ని సౌరమానాన్ని లెక్కిస్తారు. సూర్యుడు ప్రవేశించిన సమయాన్ని సంక్రమణం అంటారు. ఆయా రాశుల్లో సూర్యుడు సంచరించే కాలాన్ని సౌరమానం అంటారు. సూర్య భగవానుడు ధనుస్సు రాశిలో ప్రవేశించిన సమయం ధనుస్స ంక్రమణం, ధనుస్సులో సూర్యుడుండే కాలాన్ని ధనుర్మాసమని అంటారు. సూర్యుడు కర్కాటక రాశిలో ప్రవేశించడాన్ని కర్కాటక సంక్రమాణం అంటారు. అక్కడ నుంచి దక్షిణాయనం ప్రారంభవుతుంది. మకర రాశిలో సూర్యుడు ప్రవేశించిన సమయాన్ని మకర సంక్రమాణం అంటారు.. ధనుర్మాసంలో సూర్య ఆరాధనే ప్రామాణికం కావడంతో సూర్యోదయానికి ముందే ఆరాధనలు, అర్చనలు పూర్తి చేస్తారు..కర్మయోగం, జ్ఞానయోగం, భక్తి యోగం, కార్తికేయుడు, కాలబైరవుడు, దత్తాత్రేయుడితో పాటు భగవద్గీత అవతరించింది కూడా ఈ మాసంలోనే కావడం విశేషం..మార్గశిర మాసం శ్రీకృష్ణతత్వానికి ప్రతీకగా నిలుస్తుంది.. ఈ మాసంలోనే లక్ష్మీదేవిని, నారాయణుడిని తులసీ దళాలతో పూజిస్తే సకల సంపదలు కలుగుతాయని శాస్త్రాలు చెబుతున్నాయి.. ముఖ్యంగా ఈ నెల రోజులు ఇంటి ముందు ముగ్గులు వేయడయం సంప్రదాయం.. ఈ మాసంలోనే హరిదాసు సంకీర్తనలు అందరిని అలరిస్తాయి..

**మహా విష్ణువుకు ప్రతీకరం:**

మార్గశిర పౌర్ణమి తర్వాత పాడ్యమి నుంచి వైష్ణవులు ఈ వ్రతానికి శ్రీకారం చుదుతారు..విష్ణుమూర్తికి ఎంతో ప్రతీకరమైన మాసం ధనుర్మాసం.. ధనుస్సంక్రమణ రోజున నదీ స్నానాలు పూజలు, జపాలు చేస్తే మంచిదన్నది భక్తుల విశ్వాసం.. సాక్షాత్తు భూదేవి అవతారమైన అండాళ్ రచించిన దివ్య ప్రబంధమే తిరుప్పావై..ద్రవడ భాషలో.. 'తిరు' అనగా పవిత్రం,,

# ఈ క్రాప్ నమోదుపై రైతులకు అవగాహన కల్పించాలి

**: పీఎం కిసాన్ పథకానికి సంబంధించి రైతులకు ఈ కేవైసీ చేయించండి**

**: జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి**



**కర్నూలు, డిసెంబరు 16, ప్రభాతవార్త :** రబీ లో సాగు చేసిన పంటలకు సంబంధించి ఈ క్రాప్ నమోదు పై రైతులకు అవగాహన కల్పించి వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పీ ఎం కిసాన్ పథకానికి సంబంధించి ఈ కేవైసీ చేయించుకోని రైతులకు అవగాహన కల్పించి ఈ కేవైసీ చేయించేందుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.. అలాగే ఆధార్ తప్పుగా నమోదయిన పీ ఎం కిసాన్ లబ్దిదారుల జాబితా రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించడం జరిగిందని, జాబితాలో ఉన్న రైతులు ఆధార్ వివరాల్లో ఉన్న తప్పులు సరిచేసి కచ్చితమైన వివరాలను నమోదు చేయించుకోవాలని జేసీ కోరారురైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కియోస్క్ మిషన్లు తప్పకుండా పనిచేసేలా వ్యసాయ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.. సాంకేతిక సమస్యలు ఏవైనా ఉంటే వాటి గురించి వైయస్సార్ యాప్ లో రికార్డ్ చేయాలన్నారు. అనంతరం విత్తన దుకాణాల తనిఖీపై జేసీ ఆరా తీశారు. నకిలీ విత్తనాల అమ్మే వారిపై క్రిమినల్ కేసులు బుక్ చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి ని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.ఉద్యాన శాఖకు సంబంధించి జిల్లాలో ఫ్లోరికల్చర్ సాగుకు వీలుగా జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చర్యల్లో భాగంగా వైయస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు గోనెగండ్ల, ఆదోని, కల్లూరు మండలాల్లో పర్యటించి ఫ్లోరికల్చర్ సాగుకు అనుకూలతను పరిశీలించారన్నారు. జిల్లాలో వెదురు సాగు పెంపుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.. డ్రిప్ ఇరిగేషన్ కు సంబంధించి జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాల సాధనకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని ఏపీఎంఐపి పిడి ఉమాదేవిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఆదోని ప్రాంతంలో ఉపాధి కల్పన కార్యక్రమాలపై హార్టికల్చర్ మరియు పశువర్ధక శాఖ శాఖల ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆదోని ప్రాంతంలో కమ్యూనిటీ ఫార్మ్ పాండ్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జేసీ సూచించారు..మాంసం, పౌల్ట్రీ, పాడి పరిశ్రమ అభివృద్ధి పై కూడా దృష్టి పెట్టాలన్నారు..ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన తదితర పథకాల పై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఫిషరీస్ అధికారి శ్యామలను ఆదేశించారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ, మార్కెటింగ్, ఉద్యాన, ఏపీఎంఐపీ, మార్క్ ఫెడ్ తదితర శాఖల అధికారులు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా.. మార్చిన వైసీపీ ప్రభుత్వం

**: మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి**

**గడివేముల, డిశంబర్16, ప్రభాతవార్త ;** వైసీపీ ప్రభుత్వం అంచెలంచెలుగా మద్యపాన నిషేధం చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందని రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన సీఎం అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా చేశాడని, జగన్ పోవాలి.. చంద్రబాబునాయుడు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, మాజీ ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గడిగరేవుల గ్రామంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని, రైతులు, కార్మికులు, యువత, కర్షకు లు, విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యవంతులుగా చేసి తిరిగి టీడీపీ పార్టీని అధికారంలోకి తేవడానికి 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక హామీలు నెరవేర్చిన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు వంగాల శ్రీనివాసరెడ్డి, మండల మాజీ ఉపాధ్యక్షుడు, టీడీపీ సీనియర్ నాయకుడు బిడుదూరి సీతారామిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, చిందుకూరు సర్పంచ్ అనసూయమ్మ, ఒండుట్ల సర్పంచ్ గంగాధరప్రెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర్ బత్తుల సుభద్రమ్మ, రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ వడ్డు లక్ష్మీదేవి, దుర్వేసి కృష్ణయాదవ్, పంట రామచంద్రరెడ్డి, పంట దిలీప్‌కుమార్, సిద్ధం శ్రీనివాసులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు,డిసేంబర్16, ప్రభాతవార్త**

లోక కల్యాణం కొసం దేవస్థానం శుక్రవారం నాడు సాయంకాలం శ్రీస్వామి అమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.కాగా ఈ రోజు లక్షకుంకుమార్చన తరువాత ఈ ఈఊయల సేవను జరిపించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.ఆ తరువాత విశేషంగా అమ్మవారికి అష్టోత్తరం, త్రిశతి, ఖడ్గమాల, సహస్రనామపూజలు,స్వామివారికి సహస్రనామార్చన జరిపించబడింది.చివరగా ఊయలసేవ నిర్వహించబడింది. ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ, పుష్పార్చనలు జరిపించబడ్డాయి.



# నాణ్యతకు తిలోదకాలిస్తున్న మంచినీటి ట్యాంకులు...?

**: నాణ్యత ప్రమాణాల అధికారులు పర్యవేక్షణ ఏక్కడ...?**

**: పనుల పర్యవేక్షణ సంబంధిత అధికారులకు పట్టదా...?**

**శ్రీశైలంప్రాజెక్టు,డిసేంబర్16,ప్రభాతవార్త :** సుండిపెంట కాలనీ వాసుల నీటి దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం రమారమి రూ.7 కోట్ల నిధులు మంజూరు చేస్తే పనులు చెక్కించుకున్న సి.ఆన్ ఫర్మ్ (కంపేనికి) చెందిన గుత్తేదారుడు మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంకులు, నూతన పైప్‌లైన్ల నిర్మాణ పనులకు సంబందించి నిర్మాణాల్లో నాణ్యతకు తిలోదాకాలు ఇస్తు పనులను నిర్వహించడం కాలనీ ప్రజల్లో చర్చానీయాంశంగా మారింది. ట్యాంకుల నిర్మాణ పనుల్లో ఇసుక వాడాల్సి ఉండగా డస్ట్‌పోడిని కలిపి పనులు జరిగిస్తుండడంతో గుత్తేదారుడు నాణ్యాత ప్రమాణాలు ఏమాత్రం పాటిస్తున్నాడో కళ్లకు కట్టినట్లు ఇట్టే అర్థం అవుతుంది.ట్యాంకుల నిర్మాణ పనుల్లో గుత్తేదారుడు సంబందితశాఖతో కుదుర్చుకున్న ఒప్పందంలో ఎక్కడైన డస్ట్‌పోడిని ఉపయేగించి పనులు నిర్వహించమని ఏమైన ఉందా..? నాణ్యతకు తిలోదకాలు ఇచ్చే విధంగా పనులు నిర్వహిస్తుంటే సంబందితశాఖ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పర్యవేక్షణ అనేది లేకపోవడంతో గుత్తేదారుడు యద్దేచ్ఛగా పనులు చకచక సాగిస్తున్నాడు.అదే విదంగా నిర్మాణ పనుల్లో క్వాలిటి ఆండ్ క్వాంటిటి ఆదికారుల పర్యవేక్షణ కూడా లోపించినట్లు స్పష్టం అవుతుంది.గుత్తేదారుడు పనులకు సంబందించి సంబందితశాఖతో కుదుర్చుకున్న ఒప్పంద గడువు కూడా ఈ నెల చివరిలో ఉంటున్నప్పటికి ఇంత వరకు పనులు నత్తనడకనే సాగుతుండడం గమనార్హం.పనుల ప్రారంభం నాటినుండి ఇప్పటి వరకు రెండు నుండి మూడు గుంపుల వరకు పనులు నిర్వహించే వారు మారినట్లు విశ్వసనీయ సమాచారం.ఇప్పటి వరకు లోపభూయిష్టంగా పనులను సాగిస్తున్న గుత్తేదారుడు మంచినీటి ట్యాంకుల పటిష్టత ఎంతకాలం అన్నది తెల్చాల్సి ఉంది.ఫైప్‌లైన్ల పనులు కూడా హెచ్చుతగ్గులుగా వేస్తు కాలనీ ప్రదాన రోడ్లన్ని ద్వంసం చేస్తు తమ పని పూర్తిఅయితే చాలు అన్న క్రమంలో స్థానికంగా పనులను చక్కబెడుతున్న గుత్తేదారుడి బినామి వ్యవహరించడం చర్చానీయాంశంగా మారింది.ఇన్ని కోట్ల రూపాయల పనులు గుత్తేదారుడు నిర్వహిస్తున్న సంబందితశాఖ అధికారులు గుత్తేదారుడిని వెనుకేసుకోని వస్తున్నారా..? లేక పనులు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా జరిగినా మాకేందుకులే అని మిన్నకుండడంలో అంతర్యం ఏమిటి..? గుత్తేదారుడితో అధికారులు ఏమైన లోగుట్టు ఒప్పందం ఏమైన కుదుర్చుకున్నారా...? గుత్తేదారుడు చేస్తున్న పనులను పర్యవేక్షించి తప్పులు ఏమైన ఉంటే సరిచేయాల్సిన అధికారుల జాడ కానరాకపోవడంపై కాలనీ వాసుల నుండి పలు సందేహాలు ఉత్పన్నమవుతున్నాయి.నత్తనడకన,నాణ్యత ప్రమాణాలను పాటించకుండా పనులు నిర్వహిస్తున్న గుత్తేదారుడిపై సంబందితశాఖ అధికారులు ఎటువంటి చర్యలకు ఉప్రక్రమిస్తారో అన్నది వేచి చూడాల్సి ఉంది.





## వైసీపీ పాలనను సాగనంపండి

**క్రిష్ణగిరి, డిసెంబర్16, ప్రభాతవార్త :** వైసీపీ పాలనతో రాష్ట్రం అన్ని రంగాల్లో అథోగతి పాలు అయిందని రాష్ట్రానికి ఇదేం కర్మ అని మండల టి.డి.పి నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు ఆలంకొండ నబిసాహెబ్,మండ ల టి.డి.పి అధ్యక్షులు కటారుకొండ మద్రి శ్రీరాములు అన్నారు. శుక్రవారం మండల పరిదిలోని ఆలంకొండ గ్రామంలో రాష్ట్రానికి ఆదేం కర్మ కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు గ్రామంలో ఇంటి ఇంటికి వెళ్లి వైసీపీ పార్టీ రాష్ట్రానికి చేస్తున్న అన్యాయాలను అక్రమాలను వివరించారు.వైసీపీ నాయకులు చేస్తున్న అరాచాకాలకు భయపడి పెట్టుబడులు పెట్టేవారు ముందుకు రావడం లేదన్నారు.ఉన్న కంపెనీలే వేరే రాష్ట్రాలకు తరలిపోవుచున్నా యి.మనకు రూపాయి వేసి వారు వంద రూపాయలు దోచుకుంటున్నారు.కనుక వచ్చే ఎన్నికల్లో వైసీపీ పార్టిని సాగనంపాలన్నారు.ఈ కార్యక్రమంలో తె లుగుయువత మండలఅధ్యక్షు లు బొంతిరాళ్ల రఫీసాహెబ్,ఆలంకొండ రఫీ, లక్ష్మినారయణ, బాల శ్రీనివాసులు తదితరులు పాల్గోన్నారు.

## సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా..

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** సమాజంలో జరుగుతున్న అనేక అవకతవకలు అరికడుతూ ప్రజల కోసం మహిళల అభివృద్ధికోసం వివిధ సామాజిక కార్యక్రమాలు చేపట్టడంతో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యురాలిగా ఎస్ మహేశ్వరీని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ ఎంపిక చేయడం సేవకు గుర్తింపుగా నిదర్శనమని దళిత బహుజన సంఘాల గౌరవాధ్యక్షులు మేకల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎసి వెంకటసుబ్బయ్య, న్యాయసలహా రాష్ట్ర అధ్యక్షులు డా.జి.బాలసా ్వమిలు పేర్కొన్నారు. జాతీయ సఫారి కర్మచారి సంఘం నుంచి ఎన్నికైన సోమవరపు మహేశ్వరీ సేవలను కొనియాడారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుడి మహిళల సంక్షేమం కోసం పాటుపడిన ఈమహేశ్వరీకి మరిని ్న సేవా కార్య క్రమాలు చేయాలని వారు కోరారు. సమావేశంలో పొరహక్కుల సంఘం నాయకులు రాజు, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, సంఘం మధు, ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌బాల్ పోటిలకు విద్యార్థి ఎంపిక

**ఎమ్మిగనూరు. డిసెంబర్16 ప్రభాతవార్త!** ఎమ్మిగనూరు పట్టణంలోని రావుస్ డిగ్రి కళాశాల విద్యార్థి రాము సౌత్ జోన్ ఫుట్ బాల్ పోటీలకు ఎంపిక కావడంతో సీఈఓ తిరుమల రెడ్డి అభినందించారు. ఈసందర్బంగా సీఈఓ ఒక ప్రకటనలో తెలుపుతూ రాయలసీమ యూనివర్సిటి ప్రకటించిన ప్రాబుల్స్ జాబితాలో రావూస్ విద్యార్థి రాముకు గోల్ కీపర్‌గా స్థానం దక్కిందన్నారు. ఈ ప్రాబుల్స్ ఈనెల 17నుండి 20వరకు రాయలసీమ యూనివర్సిటిలో జరగనున్నాయిని అలగే ఈనెల 23నుండి 31వరకు కేరళలోని కొట్టయామ్ యూనివర్సిటిలో సౌత్‌జోన్ పోటిలకు ఎంపికైన రాముకు కళాశాల యాజమన్యాయం రాముకు అర్థికంగా అదుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా

# అనుమానమే కడతేర్చింది..!

(మొదటి పేజీ తరువాయి)

**అక్రమ సంబంధం..అన్నంలో మందు పెట్టారనేది హత్యకు ప్రధాన కారణం..!**

కురుబ తాండ్రపాడు గోవర్ధన్ అలియాస్ గోగన్నకు ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె సంతానం. కూతురు గోవిందమ్మ పెళ్లి చేసుకుని భర్త ఇంట్లో ఉంటుంది. కుమారుల్లో మొదటి కుమారుడు తాండ్రపాడు పెద్ద రామ గోవిందుకు గూడూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన రామేశ్వరితో ఐదేళ్ల క్రితం వివాహమైంది. రెండో కుమారుడు తాండ్ర పాడు చిన్న రామగోవిందుకు కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన రేణుకతో 2020లో ప్రేమవివాహం అయింది. అయితే ఈ అన్నదమ్ములు ఇద్దరికీ సంతానం కలుగలేదు. సంతానం కోసం ఆసుపత్రికి కూడా మామ ఎప్పుడు డబ్బులు ఇవ్వలేదు. పుట్టింటి వారిచ్చిన డబ్బులతో పిల్లల కోసం చూపించుకున్నారు. అయితే ఓ రోజు రాత్రి ఎవరో గుర్తుతెలియని వ్యక్తి కిటికీ నుండి రేణుకను చూస్తుండగా నేను చూశా నని ఏ2 తండ్రికి,రేణుక భర్తకు తెలియపరి చాడు. కోడలు అక్రమ సంబంధం పెట్టుకుం దనే అనుమానం మామలో నాటుకుపో యింది. కోట్ల ఆస్తి ఉండి కోడళ్లకు పిల్లలు కలగకపోవడం పైగా వేరేవారితో అక్రమ సంబంధం ఉందనేది హతమార్చాలనే కుట్రకు ఊతమిచ్చింది. అంతేగాక అన్నంలో మర్లు మందు పెట్టారని వెంటనే తీయించుకోకపోతే చనిపోయే ప్రమాదం ఉందని జొహరాపురం నాటువైద్యురాలు మతం పార్వతమ్మ చెప్పడం వీరిలో మరింత అభద్రతను పెంచింది. కోట్ల ఆస్తిపరులు కావడం పైగా కోడళ్లకు పిల్లలు పుట్టకపోవడం ఊహించని ప్రమాదమే జరిగితే మొదటికే మోసమని గ్రహించి హతమార్చడానికి స్కెచ్ వేశారు. అనుకున్న ప్లాన్ ప్రకారం ఏ2 తన భార్య రామేశ్వరిని మరదలు రేణుకను బైక్‌పై ఎక్కించుకుని మంగళి లక్ష్మన్న పొలంలో వదిలి తమ పొలా నికి వెళ్లాడు. ఏ3 మేకలు తోలుకుని పొలం వద్దకు చేరుకున్నాడు. ఏ1 ఎద్దులబండిపై పొలానికి వచ్చాడు. ఈ ఇద్దరు కోడళ్ల రోజు వలే పశువులకు మేత కోస్తుండగా ఏ3 వెనక నుండి తనతో తెచ్చుకున్న వేపకట్టెతో రేణుక తలపై బలంగా కొట్టడంతో కిందపడిపో యింది. పక్కనే ఉన్న రామేశ్వరి అడ్డుకునే ప్రయత్నంలో మామ చొక్కా పట్టగా ఇద్దరి మధ్య పెనుగులాట జరిగి మామ కట్టెతో రామేశ్వరి మొహం,తలపై బాదాడు. గమనిం చిన ఏ3 పరుగున వచ్చి వదిన తలపై బలంగా కొట్టడంతో ఆమె అక్కడే మృతిచెం దింది. ప్లాన్ ప్రకారం అంతా ముగించాక తలోదారిన తండ్రికొడుకులు ఏమీ ఎరుగని వారి వలే అక్కడి నుండి వెళ్లిపోయారు. ఏమీ ఎరుగనట్లు తమ పెళ్లాలను ఎవరో చంపే శారని కొత్త డ్రామాకు తెరలేపి ఇంటి నుండి ఎప్పుడు బయటకు రానివారు..రోడ్డు పక్కన బండి వద్ద గోబీరైస్ తింటూ పక్కోళ్లని విస్మయానికి గురిచేశారు. అంతేగాక పక్క వారిని పలకరిస్తూ తమపొలం చూసొద్దాం.. పోదామా..అంటూ సంథింగ్ రాంగ్ అనే సంకేతాలు అందించారు. తోడుకోడళ్ల అతిదారుణ హత్యకు గురైన సంఘటన జిల్లా అంతటా ఆనోటా..ఈనోటా..దావనంలా వ్యాపించింది. ఈ హత్య ఘటనతో గ్రామంలో విషాదచాయలు అలుముకు న్నాయి. విషయం తెలిసి రంగప్రవేశం చేసిన పోలీసులు హత్య మిస్టరీని గంటల వ్యవధిలో చేధించారు. కోడళ్లు ఇద్దరి హత్యకు మామ సూత్రదారి కాగా ఇద్దరు భర్తలు పాత్రదారులుగా గుర్తించారు. ఈ మహిళలు గొడ్డురాళ్ల కావడమే కాక గ్రామంలో పరాయి వ్యక్తులతో అక్రమ సంబంధం పెట్టుకున్నారని ఏరోజు అయినా మర్లుమందు పెట్టి తనను తన కుమారులను చంపేస్తారనే అభద్రతభావంతో హతమార్చడానికి ప్లాన్ చేసుకున్నట్లు మామ తాండ్రపాడు గోవర్ధన్ పోలీసుల ఎదుట ఒప్పుకున్నారు. కొడుకులను కేసు నుండి తప్పించడానికి కోడళ్ళు ఇద్దరిని తానే చంపినట్లు కూడా మామ పోలీసులతో చెప్పినట్లు తెలుస్తుంది. అయితే ముగ్గురిని విడివిడిగా ఇంటరాగేట్ చేసిన పోలీసులు హత్య ఘటనలో తండ్రితో పాటు ఇద్దరు కొడుకుల ప్రమేయం కూడా ఉన్నట్లు నిర్ధారించి ఏ1,ఏ2,ఏ3లతో పాటు నాటు వైద్యురాలు మతం పార్వతమ్మును సైతం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# భక్తి భావానికి ప్రతీక..ధనుర్మాసం..!

(మొదటి పేజీ తరువాయి)

అని, పావై అనగా వ్రతం అని అర్థం.. వేదాలు, ఉపనిషత్తుల సారమే తిరుప్పావై అని హిందూ పురాణాల్లో పేర్కొన్నారు..

**నైవేద్యంగా:**

ఈ మాసంలో శ్రీ మహావిష్ణువును మధు సూదనుడు పేరుతో పూజించి, మొదటి 15 రోజులు చక్కెర పొంగళి లేదా పులగం నైవేద్యంగా సమర్పిస్తారు. తర్వాత 15 రోజులు దద్దోజనాన్ని నివేదిస్తారు. పెళ్లీడు కొచ్చిన అమ్మాయిలు తమ ఇంటి ముందు ముగ్గులు, గొబ్బెమ్మలతో పూజ చేయడం వల్ల కోరుకున్నవరుడు లభిస్తాడని నమ్మకం..

**ఉత్తరద్వార దర్శన భాగ్యం:**

పరమ పవిత్రమైన ధనుర్మాసంలో మరో ప్రత్యేకమైన రోజు ముక్కోటి ఏకాదశి.. ఈ రోజున అన్ని వైష్ణవ ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం ఉంటుంది.. ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న వారికి పునర్జన్మ ఉండదని పురాణాలు చెబుతున్నాయి.. ముక్కోటి ఏకాదశి పర్వ దినాన ఉపవాసం ఉంటే మూడు కోట్ల ఏకదశుల వ్రతం ఆచరించినంత ఫలితం ఉంటుందని భక్తుల నమ్మకం..

## అయ్యప్పస్వామి దేవాలయానికి రూ.60వేలు విరాళం

**ఆస్పరి, డిసెంబరు 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో అయ్యప్పస్వామి దేవాలయానికి బెంగళూరుకు చెందిన విగ్రహదాత రాజన్నగౌడ్ దంపతులు కలిసి రూ.60వేలు దేవాలయ నిర్మాణానికి విరాళంగా ఇచ్చారు. గురువారం జరిగిన అయ్యప్పస్వామి 6వ మండలపూజ మహోత్సవానికి హాజరై స్వామి వారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోనే అయ్యప్ప స్వామి విగ్రహం,వినాయకుడి విగ్రహం అందించినట్లు తెలిపారు. అలాగే దేవాలయ నిర్మాణం కొరకు రూ.60వేలు విరాళం ఇచ్చామన్నారు. అనంతరం రాజన్నగౌడ్ దంపతులను అయ్యప్పస్వామి మాల ధరించిన స్వాములు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వామి గోవిందురాజులు, నరసప్ప,సూరి,రంగస్వామి, రామాంజిని,నల్లన్న,వీరేష్,దేవేంద్ర తదితరులున్నారు.

## బుక్కాపురంలో వైకాపా నాయకుల బాహాబాహీ

**వెల్దుర్తి, డిసెంబర్16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బుక్కాపురం గ్రామంలో శుక్రవారం జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకానికి సంబంధించిన సామాజికతనిఖీ బృందం ఎస్ఆర్పి వెంకటేష్‌నాయక్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.అయితే హఠాత్తుగా వైకాపా నాయకుల్లో ఒకవర్గం వారు మరోవర్గం వారితో బాహబాహీకి దిగారు.కాసేపు వారు వాగ్వివాదానికి దిగారు.దీంతో అక్కడ ఉద్రిక్ ్త త చోటుచేసుకుంది.గొడవకు గల కారణాలు తెలియాల్సి ఉంది.అయితే సోషల్‌ఆడిట్ సిబ్బంది,గ్రామస్తులు వారిని శాంతపరిచారు.అదేవిధంగా మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి,శ్రీరంగాపురం, యల్.నగరం,పుల్లగుమ్మి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి పనుల వివరాలు సోషల్‌ఆడిట్ సిబ్బంది చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ రాజునాయక్,టిఏలు రాజశేఖర్,రాజు,మాణిక్యం, శ్రీనివాసరావు,శాంతి,ఫీల్డుఅసిస్టెంట్‌లు,సీనియర్‌అసిస్టెంట్‌లు,మేటీలు తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులకి అన్యాయం చేస్తున్న కేంద్రప్రభుత్వం

**దేవనకొండ, డిసెంబరు 16, ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం వయో వృద్దులకి అన్యాయం చేస్తుందని ఆలూరు నియోజకవర్గ లోక్‌సత్తా పార్టీ ఇంచార్జ్ రామదాసుగౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో రైల్వే శాఖ నెమ్మదినెమ్మదిగా సేవా రంగం నుండి వ్యాపార రంగంగా మారిపోయిందన్నారు. దేశవ్యాప్తంగా రైళ్లలో ప్రయాణిస్తున్న వయోవృద్దులకి ఇచ్చే రాయితీలు పునరుద్దరించే పరిస్థితి లేదని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించడం అన్యాయమని దీనిని లోక్‌సత్తా పార్టీ తీ వ్రంగా ఖండిస్తుందన్నారు. దేశంలోని చాలాచోట్ల చచ్చు, పుచ్చు బోగీల్లో కనీస సౌకర్యాలు లేకుండా ప్రజలు ప్రయాణిస్తున్నారని వయో వృద్దుల రాయితీల కోసం మహారాష్ట్రకి చెందిన స్వతంత్ర ఎంపి నవనీత రాణా బుధవారం లోక్‌సభలో అడిగిన ప్రశ్నకి రైల్వే మంత్రి ఇచ్చిన సమాధానం తమకి తీవ్ర ఆవేదన కలిగిందని అన్నారు. దేశం అభివృద్ది రంగంలో ప్రయాణిస్తుందని చెప్పే ప్రధానమంత్రి నరేంద్రమోడీ వయోవృద్దులకి రైల్వే శాఖ చేస్తున్న అన్యాయంపై ఎందుకు మాట్లాడరని అన్నారు. వందే భారత్ రైళ్ల కోసం గొప్పలు చెప్పే కేంద్రంలోని మంత్రులు, వృద్దాప్యంలో పుణ్యక్షేత్రాలు పర్యటన చేసే వయోవృద్దుల కోసం పట్టించుకోకుండా ఉన్న రాయితీలు రద్దు చేయడం మంచిది కాదని మండిపడ్డారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు గుమ్మరాళ్ల సంజప్ప, వెంకటేష్,దస్తగిరి తదితరులున్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు స్వచ్ఛభారత్ నిధుల నుండి వేతనాలు అందించాలి

– ఎద్దులదొడ్డి సర్పంచ్ విజయ్

**తుగ్గలి, డిసెంబరు 16, ప్రభాతవార్త :** మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు మునపటిలానే స్వచ్ఛభారత్ నిధుల నుండి వేతనాలు ఇవ్వాలని ఎద్దులదొడ్డి గ్రామ సర్పంచ్ విజయ్ కోరారు. శుక్రవారం ఎంపిడిఓకు ఆయా గ్రామాల సర్పంచ్‌లతో కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు స్వచ్ఛభారత్ నిధుల నుంచి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ నుండి డిసెంబరు వరకు గ్రామ పంచాయతీ 15వ ఫైనల్స్ నుండి పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం 15ఫైనల్స్ ద్వారా వేతనాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని దీంతో తాము పారిశుద్ధ్య కార్మికులకు 15ఫైనల్స్ ద్వారా వేతనాలు ఇవ్వలేమని గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యలు మోటర్లు, మంచినీటి సరఫరా,విద్యుత్ దీపాలు మొదలగు పరికరాలకు సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులకు స్వచ్ఛభారత్ నిధుల నుండి వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు రామచంద్ర,మద్దిలేటి, రామానాయక్ తదితరులు పాల్గొన్నారు

## నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**ఆస్పరి, డిసెంబరు 16, ప్రభాతవార్త :** అధిక వర్షాలు,నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఈ రైతాంగాన్ని తక్షణమే ప్రభుత ్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ,రైతుసంఘం ఆద్వర్యంలో చేపట్టిన రైతు రక్షణ కాలినడక యాత్ర ఆస్పరి చేరుకుంది. ఈ కాలినడక యాత్రకు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శేషాద్రినాయుడు, రాజ్‌కుమార్, ఎంపిటిసి నరసప్ప,సిపిఎం జిల్లా నాయకులు హనుమంతు,మండల నాయకులు బాలకృష్ణ,రంగస్వామి,రామాంజనేయులు,ఎస్ఎఫ్ఐ నాయకులు రవిలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య,ఏపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాథంలు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు నష్టపోయినా ప్రభుత్వం స్పందించకపోవడం భాదాకరమన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో నకిలీ విత్తనాల దందా ఎక్కువైందన్నారు. నకిలీ విత్తనాలు రావడంతో పంట పెరుగక మొక్కలు మాత్రం పెరిగి కాయలు లేవన్నారు. జిల్లాలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులే నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నారని ఆరోపించారు. గ్రామాల్లో ఆర్‌బికెలలో కూడా సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు. ఉల్లి,మిరప పంటలకు ఎకరాకు రూ.60వేలు,పత్తి,వేరుశనగ పంటలకు ఎకరాకు రూ.40వేలు పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంటనష్ట పరిహారం అంచనా వేయడానికి కేంద్రపరిశీన బృందం జిల్లాలో పర్యటించాలన్నారు. ఈ కాలనడక యాత్ర ఆస్పరిలో సాయిబాబా దేవాలయంలో బస చేశారు. శనివారం ఉదయం యధావిధిగా కాలినడక యాత్ర ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతుసంఘం తాలుక అధ్యక్షులు నాగేంద్రయ్య, సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్ష,పట్టణ కార్యదర్శి విష్ణుమూర్తి,నాయకులు రాజశేఖర్,అంజినేయ, బ్రహ్మయ్య,ఉరుకుందప్ప,శివన్న తదితరులున్నారు.

## శ్రీమఠానికి వెండి విరాళం

**మంత్రాలయం. డిసెంబర్ 16, ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి బెంగళూరుకు చందిన భక్తుడు వెండిని విరాళంగా ఇచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు శుక్రవారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు కర్ణాటక రాజధాని నగరమైన బెంగళూరు పట్టణానికి చెందిన విజయ్ గుణలన్ అనే భక్తుడు 515 గ్రాముల వెండిని సమర్పించినట్లు వెల్లడించారు.ఈ వెండిని శ్రీమఠంలో తయారు చేస్తున్న వెండి రథోత ్సవానికి వినియోగిస్తున్నట్లు మేనేజర్ పేర్కొన్నారు.వెండి సమర్పించిన భక్తుడిని శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

## ఏబివిపి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**నందికొట్కూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** ఈ నెల 23 నుండి 25వరకు కర్నూలు పట్టణంలోని ఏ క్యాంప్‌లోని మోంటెస్సోరి స్కూల్ క్యాంపస్ నందు జరిగే ఏబివిపి 41వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఏబివిపి కళామంచ్ జిల్లా కన్వీనర్ నాగరాజు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రమేష్‌రెడ్డి, ప్రిన్సిపల్ జాన్‌ఏలిషాబాబు విడుదల చేశారు. ఈ సంధర్బంగా కన్వీనర్ నాగరాజు మాట్లాడుతు ఏబివిపి నిరంతరం దేశభక్తిని పెంపొంధించుటకు, విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్ర మహాసభలలో విద్యారంగ , రాష్ట్ర స్థితిపైన చర్చించి పలు తీర్మానాలు చేయడం జరుగుతుందని అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరేంద్ర, మధు, మోహహన్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## అంకాళమ్మ వారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్16, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం,విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది.ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం,విశేష అర్చనలు,పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి.కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం,ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది.చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి,సర్పంలో చుట్టబడిన ధమురుకం ఉండగా,ఎడమవైపున పానపాత్ర,త్రిశూలం ఉన్నాయి.కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను,కంఠాభరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్య క్రమం నిర్విఘ ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజ జరిపించబడింది.ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం,కుంకుమోదకం,గందోదకం,పుష్పోదకం,విశేషఅబిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

## ప్రభుత్వం ప్రజా సంక్షేమానికే కట్టుబడి ఉంది

– విద్య,వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది – నగర పంచాయతీ చైర్మన్ సి. హెచ్. చలంరెడ్డి

**బేతంచెర్ల, డిసెంబర్16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీఠ వేస్తూ అత్యవసరమైన విద్య,వైద్యానికి అధిక ప్రాధాన్యత అందించడం జరుగుతుందని బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సి.హెచ్.చలంరెడ్డి,వైకాపా సీనియర్ నాయకుడు బుగ్గన చంద్రారెడ్డిలు అన్నారు.శుక్రవారం పట్టణంలోని శేషారెడ్డి ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఆపరేషన్ థియేటర్‌ను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక చొరవతో పీహెచ్‌సీగా ఉన్న వైద్యశాలను సీహెచ్‌సీగా హోదా పెంచడం జరిగిందన్నారు.ఇందులో భాగంగానే పలు మౌలిక వసతులు,రోగులకు అవసరమైన సౌకర్యాలను కల్పించడం జరిగిందని వారన్నారు.వైద్య సిబ్బందిని సీహెచ్‌సీగా తగిన విధంగా నియమించడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా కుటుంబ నియంత్రణ కోసం అత్యాధునికమైన ఆపరేషన్ థియేటర్‌ను ఏర్పాటుచేసి నేటి నుంచి సేవలు అందించడం జరుగుతుందని వారన్నారు.ఇందులో భాగంగా సి.హెచ్.చలంరెడ్డి దాదాపు రూ.50వేలు విలువైన స్టెరిలైజేషన్ మిషన్‌ను వైద్యశాలకు విరాళంగా అందించారు .ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాగరికా,డాక్టర్ శ్రీనివాసులు,డాక్టర్ చరణ్‌రాజ్,వైద్య సిబ ్బంది,పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆలూరు నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం

– సీనియర్ న్యాయవాది వీరన్ననాయుడు

**ఆదోని, డిసెంబరు 16, ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి నేటివరకు అభివృద్ధి శూన్యమని సీనియర్ న్యాయవాది వీరన్ననాయుడు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రధానంగా తుంగభద్ర నది నుండి రాయలసీమ మీదుగా నీరు వస్తున్నా వాటిని వినియోగించుకోవడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారన్నారు. అగ్ర పార్టీలు ఇప్పటిదాక పాలిస్తున్నా ఆలూరు నియోజకవర్గంలో వేదావతి ప్రాజెక్టును నిర్మించలేకపోయారన్నారు. అలాగే ముఖ్యంగా రహదారుల పరిస్థితి మరీ అద్వాన్నంగా తయారైందన్నారు. రోడ్ల గుంతలు పడి ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. వైకాపా ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంది తప్ప..రోడ్లు వేయడం లేదని మండిపడ్డారు. అలాగే రైతులు టామోటా పంటను జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్నారని అయితే ఈ ప్రాంతంలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసే విధంగా తెలుగుదేశం పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామన్నారు. తెదేపా పార్టీ అధిష్టానం తనకు ఆలూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి అవకాశం కల్పిస్తే పేద,బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆలూరు నియోజకవర్గ అభివృద్ధిని చేసి చూపుతామన్నారు. ఇప్పటిదాక ఆలూరు నుండి తెదేపా పార్టీ వాల్మీకులకు టికెట్ ఇవ్వలేదని 2024ఎన్నికల్లో వాల్మీకులకు అవకాశం కల్పించి తెదేపా తనకు టికెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని ఆయన కోరారు. తెదేపా తనకు ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే వాల్మీకుల సత్తా ఏమిటో చూపుతామన్నారు.

## మెనూ ప్రకారం మద్యాహ్న భోజనం

**చిప్పగిరి, డిసెంబరు 16, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకం నంచర్ల గ్రామంలో మెనూ ప్రకారం చేస్తుండడం సంతృప్తికరంగా ఉందని ఆ గ్రామస్తులు శుక్రవారం విలేకర్లకు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలో ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనతో పాటు మద్యాహ్న భోజనాన్ని అందించి పేద విద్యార్థుల చదువులకు ప్రభుత్వం కృషి చేస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా నంచర్లలో విలేకర్లతో గ్రామస్తులు మాట్లాడుతూ నంచర్ల పాఠశాలలో మద్యాహ్న భోజనం నిర్వాహకులు మెనూ ప్రకారం అందించి ప్రభుత్వ ఆదేశాలు అనుసరించడం హర్షించదగ్గ విషయమన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు కూడా మద్యాహ్న భోజనం మెనూ విషయంలో రాజీ పడకుండ నాణ్యమైన భోజనం తయారు చేయుటకు ఉపాధ్యాయుల కృషి కూడా అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో,అన్నిరంగాల్లో పాల్గొనే విధంగా మండల స్థాయి అధికారుల ఆదేశాల మేరకు విద్యాభోదన జరుగుతుందన్నారు. ప్రతిరోజు మద్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఉండేవిధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భూ కుంభకోణానికి పాల్పడిన అధికార పార్టీ నాయకులపై చర్యలేవి?

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** గ్రీన్‌కో కంపెనీ వ్యవహారంలో పాణ్యం మండలం పినా ్నపురం గ్రామంలో ప్రభుత ్వ భూమిని, పేద రైతుల భూములను రెవిన్యూ అధికారులతో కుమ్మకై అధికార పార్టీ నాయకులు భూ కుంభకోనానికి పాల్పడ్డారని వారిపై ఇంతవరకు చర్యలు తీసుకోలేదని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసి పార్టీ అధ్యక్షులు శంకర్, జిల్లాకార్యదర్శి నరసింహులు, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి రఫీలు పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. అధికారపార్టీ నాయకులు అవినీతి ప్రభుత్వ అధికారులు కుమ్మకై పాణ్యం తహశీల్దార్ కార్యాలయాన్ని కేంద్రంగాచేసుకొని 1908 ఆర్ఎస్ఆర్ రికార్డులను నకిలీ పేర్లను ఎక్కించి దాదాపు 140 ఎకరాలను ఎకరా రూ.10 లక్షల చొప్పున దాదాపు రూ.14 కోట్ల రూపాయలు కాజేయడానికి కుట్రపన్నారని అరోపించారు. అధికారులను తక్షణమే ఉద్యోగాల నుంచి తొలగించి భూములను కబ్జాచేయడానికి ప్రయత్నించిన నాయకులపై కేసులు బనాయించి శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిచో పెద్ద ఎత్తున అందోళన చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో శంకర్, ఐఎఫ్‌టియు కోశాధికారి చౌడప్ప, కార్యదర్శి మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## పెరటికోళ్ల పెంపకం మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఆస్కారం

**పత్తికొండ, డిసెంబరు 16, ప్రభాతవార్త :** పెరటికోళ్ల పెంపకం మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఆస్కారం ఉంటుందని డ్వామా పిడి వెంకటసుబ్బయ్య అన్నారు. పట్టణంలోని సా ్థనిక వెలుగు కార్యాలయం నందు శుక్రవారం డ్వామా పిడి వెంకటసుబ్బయ్య,ఏసీ రాఘవేంద్ర,వెలుగు ఆఫీసర్ మధుబాబుల ఆద్వర్యంలో పొదుపు మహిళలకు పెరటికోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ 50యూనిట్లు పెరటికోళ్ల మహిళలకు పంపిణీ చేశామన్నారు. ఒకొక్క యూనిట్ నందు 8పెట్టకోళ్లు,మూడు పుంజు కోళ్ల ఉంటాయని వీటి ధర మార్కెట్‌లో అధికంగా ఉందని కానీ ఇక్కడ మహిళలకు రూ.3150లకు మాత్రమే అందిస్తున్నామన్నారు. ఎవరైనా పొదుపు మహిళలు కావాలనుకున్న వారికి పంపిణీ చేస్తామన్నారు.ఎంపిపి నారాయణదాసు, సర్పంచ్ కొమ్ముదీపిక,డిఎల్‌పిఓ శ్రీకాంత్‌చౌదరి, వెలుగు ఆఫీస్ సిబ్బంది,బ్రహ్మయ్య,పురుషోత్తం,రామాంజనేయులు పాల్గొన్నారు.

## 21న సీఎం జన్మదినం సందర్భంగా రక్తదానశిబిరం ఏర్పాటు

**ఆదోనిలీగల్, డిశంబర్16, ప్రభాతవార్త ;** ఈనెల 21వ తేదీన బుధవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పార్టీ కార్యాలయంలో రక్తదానశిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.గోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, యువ నాయకులు జయమనోజ్‌రెడ్డి ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. రక్తదానం చేసేందుకు ఉత్సాహవంతులైన యువకులు పార్టీ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పేర్లు నమోదు చేసుకున్న యువకులు 21వ తేదీన ఉదయం 9 గంటలకు పార్టీ కార్యాలయం వద్దకు రావాలని కోరారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు కోసిగి విద్యార్థులు ఎంపిక..

**కోసిగి, డిసెంబరు 16, ప్రభాతవార్త :** అండర్–17 విభాగానికి సంబంధించి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు కోసిగి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ ఖలీల్ అహ్మద్ శుక్రవారం విలేకర్లకు తెలిపారు..కర్నూలు జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో నవంబరు 29 నంద్యాలలో జరిగిని జిల్లాస్థాయి ఖోఖో పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనపరిచిన వారిలో కోసిగి బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు మహేష్, అంజిబాబు, లక్ష్మి నరసింహులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.. దీంతో ఈ నెల 17వ తేదినుండి 19వ తేది వరకు తూర్పు గోదావరి జిల్లా కుతులూరులో జరుగుతున్న రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో జిల్లా తరుపున పాల్గొంటారని ఖలీల్ అహ్మద్ వివరించారు.. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, సిబ్బంది తదితరులు అభినందించారు..

## రైతు వ్యతిరేక ప్రభుత్వాలను భూస్థాపితం చేద్దామ్

: పాదయాత్రకు మద్దతు పలికిన టి.డి.పి నాయకులు

**క్రిష్ణగిరి, డిసెంబర్16, ప్రభాతవార్త :** రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలను ఓటు అనే ఆయుధంతో భూస్థాపితం చేద్దామని సి.పి.ఐ,టి.డి.పి పార్టిల నాయకులు పిలుపునిచ్చారు.శుక్రవారం కటారుకొండ గ్రామం నుంచి రైతు రక్షణ కోసం సి.పి.ఐ నాయకులు పాదయాత్ర చేపట్టారు ఈ పాదయాత్ర మండలంలో రెండు రోజులు కొనసాగి కర్నూలులోని కలెక్టర్‌రేటు వద్దకు 20వ తారీఖు చేరుకుంటుదన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళతామన్నారు.ఈ పాదయాత్రకు మండల టి.డి.పి నాయకులు తమ మద్దతును తెలియ జేశారు.పాదయాత్రను ఏ.పి రాష్ట్రరైతు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రసాదు జెండా ఊపి ప్రారంభోత్స వం చేశారు.పాదయాత్ర ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ నకిలి విత్తనాలు రైతులకు అమ్మడం వలన రైతన్నలు పంటలు రాక తీవ్రంగా నష్టపోయారన్నారు.ప్రభుత్వం ఈ కంపెనీలపై పిర్యాదులు చేసిన ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు.మొద్దు నిద్ర ప్రభు త్వాలకు కనివిప్పు కలగాలని పంటలు నష్టపోయిన రైతులను వెంటనే అదుకోవాలని వా రు డిమాండ్ చేశారు.ఈ ప్రభుత్వాలు కార్పోరేట్లు కొమ్ముకాస్తున్నాయన్నారు.100కోట్లు మం ది సంపద 100 మంది దగ్గరే నిక్షిప్తం అయ్యిందన్నారు.ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రా బోయే రోజుల్లో తినడానికి తిండి దొరకదన్నారు.రైతులు పంటలు లేక ముంబయి,మద్రాసు హైదరాబాదు వంటి నగరాలకు వలసలు పోవుచున్నారు.ఉపాదిహామి పనులకు రోజుకు 500కూలీ ఇవ్వాలన్నారు.నష్టపోయిన ప్రతి పంటకు నష్టపరిహారం అందజేయాలన్నారు.ఈ పాదయాత్రతోనైనా ప్రభుత్వంలో చలనం వచ్చి రైతులను ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల సి.పి.ఐ ప్రధాన కార్యదర్శి ఖలీల్,కటారుకొండ సర్పంచు బొంతిరాళ్ల సర్పంచు రవిమోహన్ టి.డి.పి జిల్లా కార్యవర్గసభ్యులు ఆలంకొండ నబిసాహెబ్,మండల టి.డి.పి అధ్యక్షులు కటారుకొండ మద్రిశ్రీరాములు,బొంతిరాళ్ల రఫి,ఆలంకొండ రఫీసాహెబ్,లక్ష్మినారయణ,మాబాషా,సి.పి.ఐ నాయకులు కటారుకొండ ఆర్.బి చిన్న రంగన్న,గోపాలు,బొంతిరాళ్ల సుంకన్న,సోత్రం ఎర్రగుడి పరమేశ్వరరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## అడుగులు ముందుకు వేద్దాం

**పత్తికొండ, డిసెంబర్16, ప్రభాతవార్త:** అధిక వర్షాలు,నకిలీ విత్తనాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, రైతులను ఆదుకోవాలని రైతు సంఘం,సీపీఐ ఆధ్వర్యంలో కాలినడకయాత్రను రైతు సంఘం జిల్లా కార్యదర్శి జగన్నాథం శు క్రవారం ప్రారంభించారు.ఈ యాత్ర మద్దికెర,పెరవలి,తుగ్గలి,రాతన,పత్తికొండకు కాలినడక యా త్ర చేరుకోవడం జరిగింది.పత్తికొండ పట్టణంలోని నాలుగు స్తంభాల మండపం వద్ద బహిరంగ సభ నిర్వహించారు.ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి.రామచంద్రయ్య,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట్రాముదులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న కంపెనీల లైసెన్స్‌లు రద్దు చేసి తక్షణమే వారిని అరెస్ట్‌చేసి కేసులు నమోదు చేయాలన్నారు.జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో వలసలు ఆపడానికి గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించి రోజుకు రూ.500ల కూలీ ఇవ్వాలని,నకిలీ విత్తనాలు వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులకు న్యాయబద్ధమైన పంట నష్టపరిహారం ఇవ్వాలని,హంద్రీనీవా కాలువకు మార్చి చివరి వరకు నీళ్లు వదలాలని,పంట బీమా పథకం పూర్తిస్థాయిలో వర్తింపజేయాలని,ఖరీఫ్ సీజన్‌లో రైతులకు బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలను రద్దు చేయాలని ఏపీ రైతు సంఘం,సీపీఐ చేపట్టిన రైతు రక్షణ కాలినడకయాత్ర నాలుగు బృందాలుగా ఏర్పడి డిసెంబర్ 20వ తేదిన కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయనున్నారు.అధిక వర్షాలతో ఉల్లిపంట పొలాల్లో కుళ్లిపోయిందని కోత కోసిన కూలీల ఖర్చు కూడా రావడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు పండించిన ప్రతి పంటకు ప్రభుత్వమే రైతుభరోసా కేంద్రాలు కొనుగోలు చేస్తాయని చెప్పిన ప్రభుత్వం రైతుల ఆదాయం ఐదు రెట్లు పెంచుతామన్న కేంద్ర పాలకులు ఏమయ్యారన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకునే విషయంలో ఘోరంగా విఫలం చెందాయన్నారు.రైతులను ఆదుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పెద్దఈరన్న,కారన్న,రాజాసాహెబ్,సీపీఎం నాయకులు రంగారెడ్డి,టీడీపీ నాయకులు తిరుపాల్‌నాయుడు,తిమ్మయ్య,ఏఐఎస్ఎఫ్ నాయకులు అల్తాఫ్,దళిత సంఘాల నాయకులు గురుదాస్,ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపి యన్‌జిఓ సంఘం ఎన్నికల పరిశీలకుడుగా గువ్వల

**కోవెలకుంట్ల, డిశ ంబరు 16, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా యన్‌జిఓ సంఘలకు ఎన్నికల నగరా మ్రోగింది. ఈ ఎన్నికల పరిశీలకుడుగా కోవెలకుంట్ల కు చెందిన గువ్వల రామకృష్ణారెడ్డిని నియమించారు.గతం ఈయన ఎపి యన్‌జిఓ సంఘానికి ఉపాధ్యాక్షులుగా కొనసాగారు ప్రస్తుతము ఈయన రిటైర్డ్ కావడముతో ఈయనను ఎన్నికల నిర్వహిణ కోసం పరిశీలకుడిగా సంఘం నియమించుకుంది.

## నష్టపోయిన కంది రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**బేతంచెర్ల, డిసెంబర్16, ప్రభాతవార్త:** వర్షాలులేక నష్టపోయిన కంది పంట రైతులను ప్రభుత్వం ఎకరాకు రూ.30వేలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరిలు డిమాండ్ చేశారు.శు క్రవారం మండల పరిధిలోని నాగమల్లకుంటలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో యల్ల నాగయ్య బేతంచెర్ల పట్టణంలోని 14వ వార్డులో జరిగిన కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరిలు పాల్గొన్నారు.ఆయా సందర్భాల్లో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక పంట పొలాల్లోనే వదిలేసు ్తన్న విషయాలు ఉన్నాయన్నారు.అధిక శాతం మండలంలో కంది పంటను సాగుచేసిన రైతులకు వర్షాల ప్రభావం కారణంగా పంటచేతికొచ్చే సమయానికి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు.దీంతో రైతులు అన్ని రకాలుగా చితికిపోయారన్నారు.ప్రభుత్వం బేతంచెర్ల మండలాన్ని యూనిట్‌గా గుర్తించి కందిపంట రైతులకు ఎకరానికి రూ.30వేలు నష్టపరిహారాన్ని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.టమోట రైతులు,చామంతి రైతులు పంట కోసిన కూలీలు కూడా ఎల్లకపోవడంతో వాటిని పొలాల్లోనే వదిలేయడం జరుగుతుందన్నారు.వీరిని కూడా ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పట్టణంలోని 14వ వార్డులో సమస్యలను పరిష్కరించాలని,ప్రజలకు భారంగా నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని వారు కోరారు.మార్పు కోసం వాల్‌పోస్టర్లను షేక్షావలి చౌదరి,మేకల నాగరాజు,కౌన్సిలర్లు 14వ వార్డులో విడుదల చేశారు.ఆయా కార్యక్రమాలలో పట్టణ బీసీసెల్ అధ్యక్షులు లోకేష్ గౌడ్,రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి రవీంద్రనాయక్,రామ్మూర్తి,రామగోపాల్,నియోజకవర్గ సలహాదారు తిరుమలేష్ చౌదరి,ఆవుల రామకృష్ణ,పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వార్త



# అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన మున్సిపల్ కమీషనర్

**నందికొట్కూరు,డిసెంబర్ 16,ప్రభాతవార్త:** పట్టణంలోని గాంధీనగర్‌లోని 11, 19 అంగన్వాడీ కేంద్రాలను మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్ అకస్మిక తనిఖీ చేశారు.శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన చిన్నారుల హాజరు పట్టికను, అలాగే కేంద్రంలోని కోడి గ్రుడ్ల నాణ్యతను, చిన్నారులకు ఇచ్చే అహారాన్ని పరిశీలించారు. చిన్నారులకు మెను ప్రకారం నిభంధనల మేరకు వారికి పౌష్టికాహారం ఇవ్వాలని అలాగే సమయపాలన పాటించి కేంద్రాలలో పరిశుభ్రత అంగన్వాడీ కార్యకర్తలైన మధార్‌భీ, సాయిలీలకు సూచించారు. అనంతరం బైరెడ్డినగర్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించి ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, వారికి సరపడ ఆహారాం తయారు చేశారా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అందరు భాధ్యాతాయుతంగా పని చేయాలని ఎక్కడ విద్యార్థులకు ఇబ్బందులు కలుగకూడదని ఆయన హెచ్చరించారు.

# అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ



కోడికుడ్లను పరిశీలిస్తున్న ఎపిఎం శ్రీనివాసులు

**పగిడ్యాల, డిశంబరు 16,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా కలెక్టర్ అదేశాలమేరకు మండల స్థాయి అధికారులు శుక్రవారం పాఠశాలలలో నిర్వహిస్తున్నా మధ్యహ్నభోజన పథక పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీచేసి కోడిగుడ్లను పరిశీలించారు. తహశీల్దార్ భారతి పగిడ్యాల, నెహ్రూ నగర్, ముచ్చుమర్రి ఎంపిడిఓ బివి రమణ, ఈఓఆర్‌డి పుల్లయ్య గణపురం, ఎపిఎం శ్రీనివాసులు లక్ష్మాపురం, ప్రాతకోట గ్రామాలలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీచేసి మధ్యాహ్నం భోజన పథకంలో విద్యార్థులకు కోడిగుడ్లు, మెనూ ప్రకారం పౌష్టికాహారం, అంగన్‌వాడీ కేం ద్రాలలో గర్భిణీలకు, బాలింతలకు అందిస్తున్నారాలేదా మె నూ అమలు చేస్తున్నారాలేదా అని అరాతీశారు. కోడిగుడ్ల బరువును తూకం తూశారు. పాఠశాలలో కానీ , అంగన్‌వాడీ కేంద్రాలలో మెనూ అమలు చేయని యె డల చర్యలుతీసుకుంటామనీ అయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులకు, అంగన్‌వాడీ టీచర్లకు తహశీల్దార్ బారతి, ఎంపిడిఓ బివి.రమణ, ఈఓఆర్‌డి పుల్లయ్య, ఎపిఎం శ్రీనివాసులు తెలిపారు.

# వైఎస్సార్ భీమా పథకం పేదలకు వరం

**పెద్దకడుబూరు,డిసెంబరు 16,ప్రభాతవార్త :** వైఎస్సార్ భీమా పథకం పేదప్రజలకు ఓ వరంలాంటిదని పెద్దకడుబూరు సర్పంచ్ ఎం రామాంజనేయులు అన్నారు. ఇటీవల హార్ట్‌ఎటాక్‌తో దూదేకుల పెద్దఉసేని ఆకస్మికంగా మరణించడం జరిగింది. వారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి వైఎస్సార్ భీమా పథకం కింద రూ.1లక్ష మంజూరు కావడంతో ప్రస్తుత ఖర్చుల నిమిత్తం మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో రూ.10వేలు శుక్రవారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఖర్చుల నిమిత్తం రూ.10వేలు అందచేయడం జరిగిందని మిగిలిన రూ.90వేలు వారి అకౌంట్‌కు జమచేయడం జరుగుతుందన్నారు. అలాగే ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం కింద రూ.2లక్షలు మంజూరు కావడం జరిగిందన్నారు. వారి కుటుంబానికి బాసటగా నిలిచి ఆర్థిక సహాయానికి సహకరించిన మండల వైసిపి నాయకులు బాపురం రామ్మోహన్‌రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి,పంచాయతీ సెక్రటరీ,సచివాలయ సిబ్బంది,వాలంటరీ షబ్బీర్ ప్రతిఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

# నందికొట్కూరు ఇన్‌చార్జ్ తహసిల్దార్‌గా పుల్లయ్యయాదవ్



**నందికొట్కూరు,డిసెంబర్ 16,ప్రభాతవార్త:** నందికొట్కూరు మండల ఇన్‌చార్జ్ తహసిల్దార్‌గా జూపాడు బంగ్లా మండలం తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తు న్న పుల్లయ్యయా దవ్ ని యమితుల య్యారు. ఇక్కడ పనిచేస్తున్న తహసిల్దార్ రాజశేఖర్‌బాబు సెలవుపై వెళ్ళడంతో ఆయన స్థానంలో పుల్లయ్య శుక్రవారం భాధ్యతలు చేపట్టారు.కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది అందరు సమయపాలన తప్పని సరిగా పాటించాలని తెలిపారు.

# యువకుని మృతదేహానికి పోస్ట్‌మార్టం పూర్తి



**మంత్రాలయం,డిసెంబర్ 16,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై దొడ్డ బళ్ళాపుర నుండి వచ్చి తుంగభద్ర నదిలో మునిగి మృతి చెం దిన అరుణ్ కుమార్(24) మృతదేహానికి మంత్రాలయం పోలీ సులు శుక్రవారం పోస్ట్‌మార్టం పూర్తిచేశారు.పవిత్ర పుణ్యస్నా నం ఆచరించడానికి తన స్నేహితులతో కలిసి తుంగభద్ర నదలోకి వెళ్ళిన అరుణ్ కుమార్ ఈత రాకపోవడంతో నదిలో మునిగి మృతి చెందాడు.యువకుని తల్లిదండ్రులు వచ్చిన తరువాత పోలీసులు కేసు నమోదు చేసి పోస్ట్‌మార్టం నిర్వహించారు.

# గుంతలు తవ్వారు - వదిలేశారు

**కర్నూలు మున్సిపల్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** కర్నూలు పట్టణంలోని 6వ వార్డు నందు పైపులైన్ మార్చుట కొరకు రొడ్డును తవ్వేసిన మున్సిపల్ కార్పొరేషన్ అదికారులు నెలరోజులు అయినా తవ్విన గుంతలు పూడ్చివేయకుండా వదలివేయడం సమంజసమా అంటూ సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రాజశేఖర్, అబ్దుల్‌దేశాయ్‌లు పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలను ఇబ్బంది పెట్టడం ఏమాత్రం సబబుకాదంటూ ప్రశ్నించారు. వార్డు కార్పొరేటర్ నిలోఫర్ పట్టిపట్టనట్లు వ్యవహారించడం వార్డు ప్రజలను అశ్చర్యానికి గురిచేసిందని వాపోయారు. బడేబీచ్ ప్రాంతంలో కూడ మురికికాల్వలు నిండిపోయి దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయని అధికారులు, కార్పొరేటర్లు పట్టించుకోవడం లేదన్నారు. డంపుయార్డును తలపించే విధంగా ఉందని వారు విమర్శించారు. డీజిల్ ధరలు పెంచి నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ ఉంటే మరో వైపురాష్ట్ర ప్రభుత్వం నేనేమి తక్కువ అన్నట్లు భారాలు వేయడం రాష్ట్ర ప్రజలను పీకల్లోతుకు నెట్టుతుందన్నారు. వారుడ పర్యటనలో ఏరియా కార్యదర్శి బషీర్, స్థానిక కార్యకర్తలు ఫైరోజ్, షేక్ అహ్మద్, సయ్యద్‌బాష, నవీన్, గోరె బై తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరి దుఖాణాదారులు

# తరలింపునకు ససేమిరా"!!

### మంచీనీరు,కరెంటు నిలిపివేసిన అదికారులు



దుఖాణాలను మూసివేసిన వ్యాపారస్తులు

**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబర్16,ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానంలో దుఖాణాదారుల తరలింపు ప్రక్రియ దేవస్థానం అదికారులకు కత్తిమీదా సాములా మారుతుంది.వ్యాపారస్తులు కోర్టు ఉత్తర్వులకు ప్రకారం తరలింపునకు సిద్దమని నూతన లలీతాంబిక దుఖాణాల్లో వ్యాపారం నిర్వహించుకునేందుకు డిప్పులో పాల్గొని దుఖాణాలు దక్కించుకున్న వ్యాపారులు పాత దుఖాణాలను ఖాళీ చేయకుండా ససేమిరా అంటూ మొండిపట్టు పడుతున్నారు.దేవస్థానం అబివృద్దికి అందరు సహకరించాలని దుఖాణా దారులను అదికారులు పదే పదే కోరుతున్నా వ్యాపారస్థులు పెడచెవిన పెడుతూ తరలింపు ప్రక్రియ ముందుకు కోనసాగకుండా రోజుకో హైడ్రామ నడిపిస్తుండడం దేవస్థానం అదికారులకు సవాలుగా మారింది.గతంలో దుఖాణాలు దక్కించుకోని ఖాళీ చేయకుండా ఉన్నా 24 దుఖాణాలకు దేవస్థానం అదికారులు ఈనెల 13వ తేదిన మంచీనీరు,కరెంటు సరఫరాను నిలిపివేసిన సంగతి పాఠకులకు విధితమే.నూతనంగా ఈ నెల 3వ తేదిన దేవస్థానం వారు కోర్టు ఉత్తర్వులను అమలుపరుస్తూ దుఖాణాదారుల కోరకు డిప్పు పద్దతిని పాటించగా అందులో 101 దుఖాణాలను డిప్పులో దకి క్కించుకున్నా వారు కూడా ఖాళీ చేయకుండా కుంటి సాకులు చేప్పుతూ దేవస్థానంలో వ్యాపారస్థులు అనసరిస్తున్న తీరు సరిగాలేదని క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది.దుఖాణాల మార్పునకు వ్యాపారస్థులు మొగ్గు చూపకపోవడంలో లోగుట్టు మంత్రం ఏమైన నడుపుతున్నారా...? రాజాకీయ నాయకుల ప్రసన్నంతో దుఖాణాదారులు మరోమలుపు తిప్పనున్నారా...? అంతర్‌లీనంలో జరుగుతున్న సంఘర్షనకు సూత్రదారులేవరు...? ఈ ప్రశ్నలన్నింటికి సమాదానం వెలుగు చూడాల్సి ఉంది.అదే విధంగా వ్యాపార వర్గాల్లో కూడా రెండు మూడు వర్గాలు ఏర్పడడంతో దేవస్థానంలోని దుఖాణాల తరలింపు ఒక తాటిపైకి రాకపోవడం గమనార్హం.ఈ నేపధ్యాంలోనే దేవస్థానం అదికారులు మాత్రం అటంకాలు ఎన్ని వచ్చిన తరలింపు ప్రక్రియ మాత్రం తప్పదన్నట్లుగానే వ్యవహరించడం జరుగుతుంది.ఈక్రమంలోనే దుఖాణాదారులు దుఖాణాలను తేరవకుండా మూసివేశారు.కాగా దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న ఆదేశాల మేరకు శుక్రవారంనాడు దేవస్థానం అదికారులు సహయ కార్యనిర్వహణాదికారి శ్రీనివాసరెడ్డి,ఈఈ రామకృష్ణ,డిఈఈ నరసింహరెడ్డి,పర్యవేక్షకులు అయ్యన్న,సిఎస్‌ఓ నరసింహరెడ్డి,రెవిన్యూఇన్స్పెక్టర్ శ్రీనివాసులు,పిఆర్‌ఓ శ్రీనివాసరావు,సంయుక్తంగా కలసి మరోమారు 101 దుఖాణాలకు కూడా మంచీనీరు,కరెంటు సరఫరా నిలివేయడం జరిగింది.దుఖాణాల తరలింపులో ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా శ్రీశైలం సర్కిల్‌ఇన్స్‌పేక్టర్ దివాకర్‌రెడ్డి,సభ్‌ఇన్స్‌పేక్టర్ లక్షణ్‌రావుల పర్యవేక్షణలో పోలిసు బందోబస్తు నిర్వహించారు.ఈ నేపధ్యాంలోనే సర్కిల్ ఇన్స్‌పేక్టర్ దివాకర్‌రెడ్డి దుఖాణాదారులందరు తరలింపునకు సహకరించాలని వ్యాపారస్తులకు తెలియజేసారు.దుఖాణాల తరలింపు అనేది సజావుగా సాగుతున్నాదా లేదా అనేది వెచి చూడాల్సి ఉంది.

# చురుగ్గా సాగుతున్న నాడు-నేడు పనులు

### -రూ.1.50 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

### -ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి చొరవతో నిధులు మంజూరు

### -హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు



**చిలకలడోణ(మంత్రాలయం),డిసెంబర్ 16,ప్రభాతవార్త:** కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారుచేసి పేద విద్యార్థులకు సైతం ఉన్నత విద్యను అందించాలనే ఉన్నతమైన లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ రూ.కోట్ల నిధులతో నాడు-నేడు పనులను ప్రారంభించాడు.ఇందులో భాగంగా మంత్రాలయం మండలంలోని చిలకలడోణ గ్రామంలో ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని పాఠశాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో నాడు-నేడు పథకంలో భాగంగా ప్రభుత్వం ద్వారా నిధులను మంజూరు చేయించారు.పాఠశాలకు తొమ్మిది అదనపు గదులు,ప్రహరీగోడ,మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం,ఫ్యాన్‌లు,తాగునీటి సౌకర్యం,ఫర్నిచర్ తదితర సౌకర్యాలను కల్పించడానికి ప్రభుత్వం సుమారు రూ.1.50 కోట్లు మంజూరు చేసింది.ప్రస్తుతం పాఠశాల నాడు-నేడు పనులు చురుగ్గా సాగుతున్నాయి.బేస్‌మట్టం పనులు పూర్తై గోడల నిర్మాణానికి కాలమ్‌లు వేశారు.బేస్‌మట్టంలో ఎర్రమట్టి వేసి గోడల నిర్మాణానికి సిద్దంగా ఉంచారు.క్యూరింగ్ పనులు అయిన వెంటనే గోడల నిర్మాణాలు చేపట్టనున్నారు. త్వరలోనే గోడల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు.ఏఈ మహేష్,ప్రధానోపాధ్యాయులు నాగరాజు,విద్యాకమిటీ ఛైర్మెన్ రంగస్వామిలు నిత్యం పనులను పర్యవేక్షిస్తూ పనులు కొనసాగిస్తున్నారు.నూతన అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డికి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.అదేవిధంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అధికారులు పొలాల వైపు చూడండి

### - నాపంట పొలాలనే పర్యవేక్షించలేదు

### - తుఫాన్ ప్రభావానికి గురైన రైతాంగాన్ని ఆదుకోండి

### - జిల్లా వ్యవసాయ సలహామండలి సమావేశం



సమావేశంలో ఛైర్మన్, మార్క్‌ఫెడ్ ఛైర్మన్, జేసి

**నంద్యాల, డిసెంబరు 16, ప్రభాతవార్త:** జిల్లాలో మాంఢూస్ తుఫాన్ ప్రభావానికి గురైన రైతాంగాన్ని ఆదుకోవాలని గ్రామస్థాయి వ్యవసాయ, హార్టికల్చర్ సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకోవాలని వారు పొలాలవైపు పయనించాలని జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ వంగాల భరత్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో సమావేశాన్ని నిర్వహించారు. మార్క్‌ఫెడ్ ఛైర్మన్ పిపి నాగిరెడ్డి, జాయింట్ కలెక్టరు నిశాంతితో పాటు, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు, జిల్లా ఉద్యానశాఖ అధికారి నాగరాజు, పశుసంవర్థకశాఖ అధికారి జెడి రమణయ్యలు సంబంధిత వ్యవసాయ అనుబంధరంగాల అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు 30 ఎకరాల ఉద్యానపంటలు వేశానని ఇప్పటివరకు ఏ ఒక్క హార్టికల్చర్ అధికారి క్షేత్రస్థాయిలో నా పొలాన్ని సందర్శించి ఎలాంటి సలహాలు, సూచనలు ఇవ్వలేదన్నారు. వ్యవసాయ సలహామండలి జిల్లా ఛైర్మన్‌గా ఉన్న నా పంటలనే సందర్శించనప్పుడు సామాన్య రైతులకు ఎలాంటి సేవలు అందిస్తారని ఆయన ప్రశ్నించారు. రైతులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సరైన సలహాలు ఇచ్చి దిగుబడులు పెంచేందుకు అధికారులు కృషిచేయాలని సూచించారు. తుఫాన్ ప్రభావితంగా 189 హెక్టార్‌లలో దెబ్బతిన్న వాణిజ్యపంటలకు నష్టపరిహారం కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలన్నారు. సంజామల మండలంలో ఆధార్ అప్‌డేట్ కాకపోవడం వల్ల పిఎం కిసాన్ పరిహారం అందలేదని వారం రోజుల్లోచర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిని అదేశించారు. జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి సిబ్బందికి సూచనలు ఇస్తే విధుల్లో నిర్లక్ష్యం లేకుండా చిత్తశుద్దితో నిబద్దతతో పనిచేసేందుకు అవకాశం ఉదనా న్నారు. జేసి మాట్లాడుతూ జిల్లాలో ఇన్స్‌రెన్స్ ప్రిమియం పొందని రైతులకు పరిహారం మొత్తం చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారి మోహన్‌రావును ఆమె అదేశించారు. సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## తాతముత్తాతల అస్తులకు

# జగనన్న ఫోటోతో హక్కు పత్రాలా?



**నంద్యాల విద్య, డిసెంబరు 16, ప్రభాతవార్త:** ప్రజలకు తమ తాత ముత్తాతలు వారసత్వంగా ఇచ్చిన భూములు, స్థలాలకు జగనన్న భూహక్కు పేరుతో, జగన్ ఫోటోతో కొత్తగా హక్కు పత్రాలు ఇవ్వడం ఏమిటని ఇదో ప్రపంచంలో మరోక వింతగా ప్రజలు చర్చించుకుంటున్నారని మాజీమంత్రి, ఎమ్మెల్సీ ఎన్‌ఎండి ఫరూక్,మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్‌చార్జీ భూమా బ్రహ్మానందరెడ్డిలు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టిడిపి అదిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 12 వార్డులో నిర్వహించారు. ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా ఘనస్వాగతంతో, పూలమాలలతో స్వాగతం పలికారు. గత ప్రభుత్వాల్లో ఎన్నడులేనివిధంగా చిత్ర విచిత్రాలు వైసీపీ ప్రభుత్వంలో మూడున్నర సంవత్సరాలుగా జరుగుతున్నాయన్నారు. భూ హక్కుపేరుతో జరుగుతున్న తంతు చుస్తుంటే ఈ సిఎం ప్రజలను, ఆస్తులను ఏమిచేస్తారోనని అనుమానం వస్తుందన్నారు. టిడిపి ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో గృహాలు ఇప్పటికి ఇవ్వలేదని రంగులు మార్చి కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిందన్నారు. బిసిలనుమోసం చేసిన ఘనత వైసీపీదే అన్నారు. బిసి సోదరులు గమనించాలని వారు కోరారు. పట్టణంలో టిడిపి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి మినహా ఎమ్మెల్యే శిల్పా హాయంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోక వందసంవత్సరాల చరిత్ర కలిగిన మున్సిలిటి అవినీతి మయం అయిందన్నారు. శేఖర్, హార్షద్‌ఖాన్, ఖలీల్, వినయ్, భాస క్కర్‌రెడ్డి, వలి, నాగార్జున, పి భాస్కర్‌రెడ్డి, జెపి, టిడిపి కార్యకర్తలు అధిక సంఖ్యల పాల్గొన్నారు.

# అన్నదమ్ములు ఇద్దరు బైండోవర్

**కర్నూలు క్రైం,డిసెంబరు 16,ప్రభాతవార్త :** తనను హత్య చేయడానికి భర్త అమర్‌నాథ్‌రెడ్డి బావ నాగలింగేశ్వర్‌రెడ్డిలు ప్రయత్నం చేస్తున్నారని భాదితురాలు న్యాయవాది సుదేష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరు అన్నదమ్ములను బైండోవర్ చేయడం జరిగిందని ఫోర్త్ టౌన్ సిఐ శంకరయ్య తెలిపారు. ఈ నెల 14న భాదితురాలు కంప్లైంట్ ఇవ్వడం జరిగిందన్నారు. భార్య పట్ల అనుమానంతో భర్త అమర్‌నాథ్‌రెడ్డి హతమార్చడానికి కుట్ర చేస్తున్నట్లు భాదితురాలు తెలిపిందని సిఐ తెలిపారు. భార్యభర్తల విడాకుల కేసు కోర్టు పరిధిలో ఉన్నట్లు భార్య పేర్కొందన్నారు. అన్నదమ్ములు ఇద్దరికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఆస్తి తగాదాలు ఉంటే పెద్దల సమక్షంలో చర్చించుకుని పరిష్కరించుకోవాలని పోలీసులు సూచించారు. పిల్లల పెంపకం విషయం ఎలా అనేది కోర్టు తెలుస్తుందని ఇరువురికి చెప్పడం జరిగిందన్నారు. భాదితురాలు పక్షాన ఉండి పోలీస్ ఆమెకు రక్షణ కల్పిస్తుందని సిఐ తెలిపారు. తన వద్ద పనిచేసే రాజు అను అతనితో నాపై దాడి చేసిన విషయం చెప్పారని బాధితురాలు సుదేష్ణ తెలిపారు. తనను హతమార్చాలని తన భర్త అమర్‌నాథ్‌రెడ్డి,బావ లింగేశ్వర్‌రెడ్డిలు స్కెచ్ వేస్తున్నారని భాదితురాలు సుదేష్ణ వాపోయారు. మహిళా న్యాయవాదిగా సమాజంలో తన ప్రాణానికి రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏంటని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 498కేసు బుక్ చేయడం జరిగిందని అలాగే గ్రీవెన్స్‌లో ఎస్పీకి కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కోర్టు తనకు తన పిల్లలకు ప్రొటెక్షన్ ఇచ్చినా కూడా తనను చంపుతామని తన ఇంటివద్ద తన భర్త,తన బావలు బెదిరిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. వీరు బెదిరిస్తున్న సంగతి గతంలో టుటౌన్ పోలీసులకు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

## అమ్మవడి ఇచ్చాడు - నాయన

# బుడ్డీతో లాక్కురంటున్నాడు



**కలుగొట్ల(కోవెలకుంట్ల),డిశంబరు 16,ప్రభాతవార్త :** రాష్ట్రంలో దశవారీగా మద్యనిషేదమువిదించి అమ్మలక్కల పుచ్చుకలను కాపాడుతాన్నాడు దానికి విరుద్ధంగా వీదికొక్క బెల్టు షాపు ఏర్పాటు చేసి పొద్దుపుచ్చుకుంటున్నారని వైసిపి ప్రభుత్వం తీరును మండల తెలుగు దేశం పార్టి ఉపాధ్యక్షులు గడ్డంనాగర్జునరెడ్డి విమర్శించారు.రాష్ట్రాని ఇదేమి కర్మ కార్యక్రమంలో బాగంగా కోవెలకుంట్ల మండలంలోని కలుగొట్ల గ్రామంలో శుక్రవారము తెలుగు దేశం మండల ఉపాధ్యక్షులు గడ్డంనాగార్జునరెడ్డి తెలుగు తమ్ములతో కలిసి ఇంటింటికి తిరుగుతూ వైసిపి ప్రభుత్వ వైపల్యాలను ఎండగట్టారు. ముఖ్యంగా అదికారములోకి రాక ముందుకు పాదయాత్రలో ముద్దులు పెట్టి నేడు గుద్దుతున్నారని అరోపించారు.పేరుకు మాత్రము అందరికి సంక్షేమ పలాలు అంటున్నారు. వారు ఇచ్చేది రూ 100అయితే తిరిగి మన వద్ద లాగుకునేది ఏకంగా 1000అన్నారు. ముఖ్యంగా అందరికి అర్థిక సహాయం అన్నారు అటోవాలకు రూ 10000వలే ఇచ్చారు.అయితే ఇందులో పెద్దతిరకాసు ఉందని చెప్పారు. అటోకు సంబందించి ఇన్సురేన్సు ఇతర వాటిని పూర్తిం మొత్తంలో చెల్లించి క్లియరెన్సు పత్రాలు ఉన్నవారికే సహాయం అందించారని అరోపించారు. సహాయం సరే తిరిగి లైటు లేక పోయిన అంగీ లేక పోయిన ఇతర కారణాలు చూస్తు ఏకంగా రూ 30000జరిమాన విదిస్తున్నారని చెప్పారు. ఇక అమ్మవడి అంటారా కరెంటు మీటరు 3000యూనిట్లు కాలితే కాదు. ఒక వేళ కాల్చక పోయిన మీటరులో లోటు పాట్లు చూపిస్తు బిల్లు 300యునిట్లు చూపించి దానికి నామం పెట్టుతున్నారని చెప్పారు. అలాగే అమ్మవడి కూడా కోత అందులో మొదటి రూ 1000అన్నారు తర్వాత మరో 500 కోత విదించి కేవలము రూ 13500మాత్రమే అందిస్తున్నారని చెప్పారు. ఇది సరే నాయన బుడ్డీ పేరుతో మద్యం ప్రియులను నిలువునా దోచుకుంటున్నారని చెప్పారు. పాదయాత్రముల మద్యం నిషేదమని చెప్పారు. అదికారములోకి రాగనే ఊరు వాడ అనే తేడా లేకుండా వీది వీదిన ఒక బెల్టు షాపు ఏర్పాట్లు చేశారని అరోపించారు.ఇలా చెప్పితే అంతా మోసము దగా అందుకు ఈరాష్ట్రంకు ఇదేమి కర్మ అంటున్నామని చెప్పారు.

# ప్రారంభమైన ఆదోని జోనల్‌స్థాయి పోటీలు

**ఆదోనిటౌన్, డిశంబర్16, ప్రభాతవార్త ;** పట్టణంలోని అక్షరశ్రీ పాఠశాలలో శుక్రవారం ఆదోని జోనల్‌స్థాయి ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ఆ పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్‌రెడ్డి, డైరెక్టర్ మేఘనాథ్‌రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. అండర్-14, 17 విభాగాల్లో మండలంలోని 45 పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. త్రోబాల్, కబడ్డీ, క్రికెట్, ఫుట్‌బాల్ పోటీలు ఈనెల 21వ తేదీ వరకు జరుగుతాయని పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులు ఆటల పోటీల్లో హోరాహోరీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేష్, షాషావలి, మస్తాన్‌వలి, లక్ష్మికాంత్, పాఠశాల ప్రిన్సిపాల్ రాఘవేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ మెను ప్రకారం చిన్నారులకు వడ్డించాలి

**నంద్యాల విద్య, డిసెంబరు 16, ప్రభాతవార్త:** జగనన్న గోరుముద్దలో భాగంగా ప్రభుత్వం ఇస్తున్న మెను ప్రకారం అంగన్‌వాడీ కేంద్రంలో నాణ్యమైన భోజనాన్ని చిన్నారులకు అందించాలని మున్సిపల్ అసిస్టెంటు కమిషనరు వెంకటదాసు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు పాఠశాలలను అంగన్‌వాడీ కేంద్రాలను అకస్మికంగా తనిఖీచేశారు. విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచాలని, అంగన్‌వాడీ కార్యకర్తలు, అయాలు,మున్సిపల్ పాఠశాలల టీచర్ల పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆయన సూచించారు. రిజిష్టర్‌లను, రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని రుచిచూశారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన బియ్యంతో రుచికరంగా వండాలన్నారు. కోడిగుడ్లు, పాలు, కూరగాయాలను పరిశీలించారు. గర్భిణిస్త్రీలు, బాలింతల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గర్భిణి స్త్రీలకు జగనన్న కిట్ల పంపిణిలో అవకతవకలు లేకుండా అర్హులైన ప్రతిఒక్కరికి అందించాలని ఆయన అదేశించారు. సమావేశంలో అంగన్‌వాడీ కార్యకర్తలు,మున్సిపల్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమాఖ్య మహిళా సభ్యులకు దిశ నిర్దేశం



**దేవనకొండ,డిసెంబరు 16,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలో శుక్రవారం మండల సమాఖ్య సమావేశపు భవనం నందు వైఎస్సార్ చేయూత మహిళ మార్ట్ ఆరంభించుటకు పథక సంచాలకులు డిఆర్‌డి-వైకెపి పిడి ఎం వెంకటసుబ్బయ్య మండల మహిళ సమాఖ్య సభ్యులు,గ్రామ సమాఖ్య సభ్యులు,విఏఎలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ మార్ట్ స్థాపించటానికి కమిటీని,మహిళ మార్ట్‌పై అకౌంట్ ఓపెనింగ్,రిజల్యూషన్స్,మ్యాక్ రిజిస్ట్రేషన్, జిఎస్‌టి రిజిస్ట్రేషన్,మార్ట్ కొరకు భవన సముదాయం మొదలగు వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఏపిడి శ్రీధర్‌రావు,డిపిఎం అనిల్,ఎంపిడిఓ గౌరీదేవి,ఏఓ ఈదృష్‌భాష, ఏపిజిబి బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ,ఎసి రాఘవేంద్ర,ఏపిఎం రమేష్,సిసిలు,మండల సమాఖ్య ఓబిలు,గ్రామ సమాఖ్య ఓబిలు,విఓఏలు పాల్గొన్నారు.

# బిసిలకు నిధులు లేని పదవులు

### -జగన్ సామానికి వర్గానికి పుష్కలంగా నిధులున్న పదవులు



సమావేశంలో మాట్లాడుతున్న సోమిశెట్టి

**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 16, ప్రభాతవార్త:** 2019 ఎన్నికలకు ముందు జగన్‌రెడ్డి నిర్వహించిన తన పాదయాత్ర సందర్భంగా బిసి సామాజిక వర్గానికి ఎనలేని హామిలిచ్చారు. వారి ఓట్లతో అధికారంలోకి వచ్చాక జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో బిసిలను అణగద్రొక్కారని కర్నూలు పార్లమెంటు తెలుగుదేశం అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అరోపించారు. శుక్రవారం జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బిసిలకు ఏదో మేలు చేస్తున్నానని గొప్పలు చెప్పుకునేందుకు 56 కార్పొరేషన్లకు ఛైర్మన్లను ఇచ్చారు వారికి కనీసం కూర్చో వడానికి సరైన కార్యాలయాలు గానీ, ఫర్నిచర్ గానీ, సిబ్బంది, కార్పొరేషన్లకు నిధులు ఇవ్వకుండానే బిసిలకిచ్చిన పదవి పుణ్యాకాలం కాస్త పూర్తి అయిపోయిందని విమర్శించారు. మొదటి నండి బిసిలంటే చిన్నచూపున్న జగన్ బిసిలకు చిన్నపీట, ఓసిలకు పెద్దపీట అన్నట్లు వ్యవహరించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వర్గానికి చెందిన వారికి పేద్దపీట వేసి నిధులున్న, ఆదాయం వచ్చే పదవులను కట్టబెట్టి వారి ఎదుగుదలకు దోహదపడ్డారని ఇది జగన్‌కు ఉన్న ద్వందనీతి అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిసిల కోసం పాటుపడే తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచి తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడను చేసుకొని బిసిల అభివృద్ధికి పాటుపడేందుకు మద్దతుగా సహకరించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కె నంద్యాల నాగేంద్రకుమార్,పోతురాజు రవికుమార్,సోమశెట్టి నవీన్, ఎల్‌వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధం



కాలిపోయిన గుడిసె వద్ద గాయాలకు గురైన మనోజ్

**వెల్దుర్తి,డిసెంబర్16,ప్రభాతవార్త :** మండలంలోని రామళ్లకోటలో ప్రమాదవశాత్తు శుక్రవారం తెల్లవారుజామున పుల్లగుమ్మి పేటలో ఉన్న గుడిసెకు ప్రమాదవశాత్లు నిప్పంటుకుంది.అయితే ఆ గుడిసెలో ఉన్న మేకపిల్లలు ఆ మంటల్లో కాలిబూడిదయాయ్యి.నిద్రిస్తున్న చెంచు మనోజక్ తేరుకొని గుడిసె బయటకు రావడంతో స్వల్పంగా గాయాలు అయ్యాయి.ఈ సందర్భంగా మనోజ్ తండ్రి చెంచుమద్దయ్య మాట్లాడుతూ మేకలను పెంచుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు.ఇలా అకస్మాత్తుగా అగ్నిప్రమాదం జరిగిందన్నారు.ఆ గుడిసెకు విద్యుత్ కూడ లేదన్నారు.గుడిసె పూర్తిగా కాలిందని, అందులో ఉన్న మేకపిల్లలు మంటల్లో కాలిపోయాయన్నారు.దీంతో దాదాపు రూ.60వేల ఆస్తినష్టం సంభవించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# నంద్యాల-జమ్ములమడుగు హైవేకు 363.60 ఎకరాలు స్వాధీనం

### - జేసి ఉత్తర్వులు

**నంద్యాల విద్య, డిసెంబరు 16, ప్రభాతవార్త:** నంద్యాల నుంచి జమ్ములమడుగు వెళ్లె జాతీయరహదారి 167కెకు సంబంధించి రహదారి నిర్మాణం కోసం 363.60 ఎకరాల భూసేకరణ నిమిత్తం నోటిఫికేషన్ జారీచేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టరు టి నిశాంతి ఉత్తర్వులు ఆర్‌సినం.బి.ఎన్‌హెచ్.1679/2022 మేరకు అదేశాలు జారీచేశారు. ఈమేరకు కోవెలకుంట్ల, ఉయ్యాలవాడ, గోస్పాడు, నంద్యాల, దొర్నిపాడు సంజామల మండలాల్లోని భూసేకరణ నిమిత్తం ఎకరాలు అవసరం అవుతాయని అదేశాలు జారీచేశారు. కోవెలకుంట్ల మండలంలో రెవనూరు, ఉప్పలూరు, కలుగొట్ల, జోలదరాశి, చింతకుంట, బోయలకుంట్ల, పొట్టిపాడు, గుళ్ళదుర్తి గ్రామాల్లో 130.276 ఎకరాలు, ఉయ్యాలవాడ మండలంలోని నర్సిపల్లె, అల్లూరు,మాయలూరు, రూపణగుడి, బొడెమ్మనూరు గ్రామాల్లో 33.004 ఎకరాలు, గోస్పాడు మండలంలోని చింతకుంట, జూలేపల్లె, పసురపాడు, గోస్పాడు, ఒంటివెలగల గ్రామాల్లో 59.342 ఎకరాలు, నంద్యాల మండలంలోని నూనెపల్లె, కానాల గ్రామాల్లో 61.317 ఎకరాలు, దొర్నిపాడు మండలంలోని గుండుపాపల గ్రామాల్లో 5.537 ఎకరాలు, సంజామల మండలం నొస్సం గ్రామంలో 74.119 ఎకరాలు కలిపి మొత్తం 363.60 ఎకరాలు జాతీయరహదారికి అవసరం అవుతాయని పేర్కొన్నారు. నంద్యాల నుంచి జమ్ములమడుగు రహదారిలో 185/9 కిలోమీటర్ల నుంచి 267/5 కిలోమీటర్ల వరకు ఈ జాతీయ రహదారి కొనసాగుతుందని జాతీయ రహదారి చట్టం 1956 మేరకు భూసేకరణ చేపట్టడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.